# అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి..

■ గ్రామాల్లో జోరందుకున్న గులాబీ శ్రేణుల ప్రచారం ■ కారెక్కుతున్న ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు

బల్మూరు, నవంబర్4: అచ్చంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా నేనే గెలుస్తా అన్ని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శనివారం మండలంలోని పోలిశెట్టిపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు గువ్వల సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో విండోచైర్మన్ నర్సయ్య, విండోసభ్యులు అంజన్‌రెడ్డి, నాయకులు గంట్ల సురేశ్, రాము, చిన్న ఎల్లయ్య, తిరుపతయ్య, బాలరాజు, నర్సింహ, జయన్న, లక్ష్మణ్ ఉన్నారు.



పోలిశెట్టిపల్లిలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో పార్టీలో చేరిన కాంగ్రెస్, బీజేపీల కార్యకర్తలు

## పదేండ్లలో గణనీయ మార్పులు

అచ్చంపేట టౌన్, నవంబర్ 4 : అచ్చంపేట పట్టణంలోని ప్రతి వార్డులోనూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని 2వ వార్డులో వార్డు కౌన్సిలర్, వార్డు ఇన్‌చార్జీలు, బీఆర్ఎస్ కార్యకర్తలు గడగడపకు వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్నారు. గత ప్రభుత్వాల హయాంలో చేయని పనులు పదేండ్లలో చేసి చూపించామని, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి కావాలంటే మళ్లీ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లకు సూచిస్తున్నారు. అదేవిధంగా పట్టణంలోని వార్డుల్లో చిన్నచిన్న గల్లీల్లో సైతం సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టామని, ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చామని, అచ్చంపేట పట్టణంలో వంద పడకల దవాఖాన నిర్మించి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తు చేశారు. గత ప్రభుత్వాల హయాంలో తాగునీటికి, సాగునీటికి ఎంతో క్లిష్టంగా ఉండేదని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చొరవతో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఒత్తిడి పెంచి అచ్చంపేటకు తాగు,సాగు నీటి కష్టాలను తీర్చారని, ఎండాకాలంలో సైతం నిండు కుండల్లా చెరువులు ఉన్నాయంటే దానికి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రోద్బలమే కారణం అన్నారు. మనకు మరిన్ని సంక్షేమ ఫలాలు అందాలన్నా, నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా మళ్లీ బీఆర్ఎస్ ఓటు వేసి గువ్వలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్, మాజీ మున్సిపల్ చైర్మన్ తుల సీరాం నాయక్, 2వ వార్డు కౌన్సిలర్ సుంకరి నిర్మలాబాలరాజు, బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, మహేశ్, లింగం, కృష్ణ, రాజు పాల్గొన్నారు.

## ఉప్పునుంతలలో కారు జోరు

ఉప్పునుంతల, నవంబర్ 4: మండల కేంద్రంలోని బీసీ కాలనీ, వెంకటేశ్వర కాలనీలో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సమస్యలను పరిష్కరించే ప్రజా నాయకుడు అచ్చంపేట అభివృద్ధి ప్రధాత, ఎల్లప్పుడూ ప్రజల కోసం పరితపించే నాయకుడు గువ్వల బాలరాజును మూడోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, శ్రీను, పర్వతాలు, మల్లయ్య, పరుశరాములు, శేఖర్, వెంకటేశ్, లింగస్వామి, సయ్యద్, రాంప్రసాద్, వెంకటేష్, మల్లేశ్, సుధాకర్, రాజు, చిన్నజంగయ్య, సురేందర్, బాలస్వామి, ప్రభాకర్, శివ పాల్గొన్నారు.

## లింగాల మండలంలో..

లింగాల, నవంబర్ 4: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు ఇంటిటికి తిరిగి ముమ్మరం చేశారు. మాజీ జెడ్పీటీసీ మాకం తిరుపతయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజును గెలిపిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ఇంటిటికి తిరిగి ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అచ్చంపేట 2వ వార్డులో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



ఉప్పునుంతలలో ఇంటింటి ప్రచారం



లింగాల: చెన్నంపల్లిలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

## జిప్సం వాడకంతో అధిక దిగుబడి



అన్నారంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారి తనూజ

వంగూరు, నవంబర్ 4: వేరుశనగలో పంటకు జిప్సం వాడితో గింజలో నూనె శాతం పెరిగి పంట అధిక దిగుబడి వస్తుందని ఏవో తనూజ అన్నారు. మండలంలోని అన్నారం గ్రామంలో శనివారం ఓ రైతు వ్యవసాయ పొలంలోని వేరుశనగ పంటలో జిప్సం వాడకంపై రైతులకు కల్పించారు. వేరుశనగ సాగు చేసిన 45 రోజుల వ్యవధిలో ఊడలు దిగే సమయంలో ఎకరాకు 200 కిలోల జిప్సంను చల్లాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో కృష్ణ, రైతులు లక్ష్మణ్, చంద్రయ్య ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

వంగూరు, నవంబర్ 4: మండలంలోని 12 పోలింగ్ కేంద్రాలను శనివారం ఎంపీడీవో విజయభాస్కర్ పరిశీలించారు. మండలంలోని పోల్కంపల్లి, డిండిచింతపల్లి, ఉమ్మాపూర్, నిజాంబాద్, గాజర, తిప్పారెడ్డిపల్లి, తిరుమలగిరి, ఉప్పల్‌పహాడ్, వెంకటాపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో కృష్ణ ఉన్నారు.

## గులాబీజెండా ఎగరడం ఖాయం



కొండారెడ్డిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ భీమమ్మ, కృష్ణారెడ్డి

వంగూరు, నవంబర్ 4: ఎవరు ఎన్ని మాయ మాటలు చెప్పినా అచ్చంపేటలో ఎగిరేది గులాబీజెండానే అని ఎంపీపీ భీమమ్మలాలూయాదవ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కొండారెడ్డిపల్లిలో వారు శనివారం స్థానక నాయకులతో పాటు ఇంటింటి ప్రచారం చేశారు. వంగూరు మండలంలో 30వేల ఎకరాలకు కేఎల్ఐ ద్వారా సాగు నీటిని అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజుదే అన్నారు. ప్రజలు అన్ని ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్‌ను పెద్ద మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



అమ్రాబాద్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న గువ్వల అమల

## ఆడపడుచులకు అండగా బీఆర్ఎస్

○ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సతీమణి అమల

అమ్రాబాద్, నవంబర్ 4: తెలంగాణ ఆడపడుచులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జీబీఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సతీమణి గువ్వల అమల అన్నారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజును అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, వితంతు, ఒంటరి మహిళలకు పింఛన్లు తదితర పథకాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ సర్పంచ్ శారద, నాయకులు జావీద్, మల్లేశ్, కిట్టు, శివ, శ్రీను, తిరుపతయ్య, జగన్, శివ, సాయిలమ్మ, భారతి, కృష్ణమ్మ, మమత, ఎల్లమ్మ, పుల్లమ్మ పాల్గొన్నారు.

## రెండోరోజు నామినేషన్లు నిల్

అచ్చంపేట రూరల్, నవంబర్ 4: అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదలై రెండు రోజులు గడిచినా అచ్చంపేటలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. శనివారం ఎవరూ వేయలేదని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో గోపిరామ్ తెలిపారు.

## గువ్వల గెలుపే లక్ష్యంగా ప్రచారం



కొండనాగులలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ అరుణ

బల్మూరు,నవంబర్4: అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గెలుపే లక్ష్యంగా మండలంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం నిర్వహించారు. గురువారం మండలంలోని కొండనాగుల, రామాజీపల్లి, మహదేవపూర్, బాణాల, గోదల్, బల్మూరు తదితర గ్రామాల్లో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. అభివృద్ధి పథకాలను, సంక్షేమ ఫలాలు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, ఎంపీటీసీ ఆంజనేయులు, సర్పంచులు శ్రీరాంనాయక్, రేవతి, శివశంకర్, పద్మ, కృష్ణయ్య, ఉపసర్పంచులు తిరుపతయ్య, రాజు, నాయకులు తిరుపతయ్య, రాములు, రమేశ్‌నాయక్, ధారసింగ్, మల్లయ్య, వెంకటయ్య, చంద్రమోహన్, బాలస్వామి, గోవర్ధన్, చంద్రయ్య, నాగయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థికి సన్మానం

బల్మూరు, నవంబర్4: మండలంలోని కొండనాగుల ప్రభుత్వ డీగ్రీ కళాశాల విద్యార్థి జయరాంకు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పూల మాల, శాలువాతో శనివారం ఘనంగా సన్మానించారు. ఆఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించేందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది నర్సింహారావు, రవి, వెంకటయ్య, జానుబాబు, నర్సింహ, అశోక్‌బాబు, తదితరులు ఉన్నారు.



కొండనాగుల కళాశాలలో విద్యార్థికి సన్మానం